
నాకు
తెలుగు
చేసింది
సత్యసాయి
కొవ్వలి

# నాకు తెలుగు చేసింది

## 'సత్య'శోధనతో నా బ్లాగ్రయాణం

(http://satyasodhana.blogspot.in)

**సత్యసాయి కొవ్వలి**

**జె.వి. పబ్లిషర్స్**

హైదరాబాద్

Naku Telugu Chesindi
('Satya'Sodhanatho Na blogprayanam)
By
Satyasai Kovvali

First Published: 2014

© Author

Address:
A-202 - NESTLE II, Near Bombay dyeing,
Lower parel, Mumbai 400013
Email: saikovvali@gmail.com
Phone 9819483562

Copies: 500

Rs. 120/-

*Book Publishing Works:*
Jyothivalaboju
jyothivalaboju@gmail.com
Phone: 80963 10140

*Cover design:*
Sourya Varenya Kovvali
Cell: 9087863809

*DTP & Typesetting:*
K. Ravi Prabha
Cell: 96666 08835

*Printed at:*
Himalaya Graphics
Chikkadpally, Hyderabad.
Ph: 66100227, 65552357

*for Copies:*
Navodaya - 040-24652387
Telugu Book House - 92474 46497

# విషయసూచిక

ముందుమాట.... కొత్తపాళీ 7

నామాట 9

ఆత్మీయవాక్కు – జ్యోతి వలబోజు 15

**కొరియా కబుర్లు**

... కొంచెం... ఘనం 17

'ఫ్లల్లి ఫ్లల్లి' 21

పురోగతీ – వివాహనాశాయ 24

తిండీతిప్పలు – 1 28

తిండీతిప్పలు – 2 33

'బోరట్' పార్వతీశం 36

అతిథి దేవోభవ 40

శ్రీరాముని దయచేతను 44

నాలుగునాళ్ళ అతిథి – లీ మ్యుంగ్ బక్ 46

**అనుభవాలూ–ఆవేదనలు**

నా కన్నీళ్ళు పొడైపోయాయి... పీడాపోయింది 47

గుండె పగిలేంత... హరికథ 50

వినాయకచవితి జ్ఞాపకాలు 53

కేవలం యాదృచ్ఛికం అనలేని ఘటనలు 56

గురుపౌర్ణమి శుభాకాంక్షలు 59

విజయదశమి శుభాకాంక్షలు 65

మొగుడు లేదా పెళ్ళాంతో ఆటలాడుకోండి 68

తనువిచ్చు తండ్రికిదె తొలి వందనం 70

మంచివాడు మా బాబాయి... 72

అన్నపూర్ణ – మాదు పిన్ని 75

పాపని పాతిపెట్టడం – మనుషులుగా చావడం 78

మనుషులూ – మతాలూ 81

ఈ మతం సమ్మతమేనా? 83

మతప్రమేయం లేకుండా న్యాయం జరగదా? 85

**అభిప్రాయాలూ–ఆలోచనలు**

దురాశ+అసంతృప్తి = ? 90

ఈ టపా 'గరికపాటి' చేయదా? 94

దొంగా? దొరా? 97

నూతన సంవత్సర శుభాకాంక్షలు 101

తిరు వైరాగ్యం 103

బాబా, కేసీఆర్, తెలంగాణ 105

ధర్మసందేహం – హైదరాబాదు ఎవరిది? 106

మత్తు వదలనూ – నిద్దుర మత్తు వదలనూ... ఎందుకొదలాలిబే? 108

ఏ నరునకు విత్తముగల దానరుడు 110

సత్యశోధన అవసరమా? 113

త్యాగరాజు తెలంగాణా ద్రోహా? 117

వినాయకుని వలే 119

నాది జ్ఞానమా? అజ్ఞానమా? 120

**తెలుగు (ల)క్షణాలు**

ఈ మధ్య నాకు బాగా తెలుగు చేసింది 122

నేనెందుకు 'బ్లాగు'తున్నాను? 127

తెలుగు బ్లాగుల దినోత్సవం – సింహావలోకనం 134

యాహూ మెసెంజర్లో తెలుగు ఆడిబుల్స్ 138

ఇలా అయితే బ్లాగడం కష్టం 141

సంగీతవైభవం 145

ఒక అంతర్జాలం – మన తెలుగు – ఇంద్రజాలం: అదీ కథ 148

**ముంబై ముచ్చట్లు**

పాత పెన్నుకి కొత్తపాళీ 152

పాపం పోలీసులు 155

గాంధీగారి వస్తువులు 158

పరీక్షలు, కాపీలు 160

పాన్ చిరాక్ 163

సింగపూరిండియా, జ్ఞానశూన్యత, పిండొడియాలు 167

వానా వానా... వెంగళప్పా 170

భాషాభిమానం 172

హమ్మయ్య... టెర్రరిస్టులు సమ్మె విరమించారు 173

**కథలూ - కాకరకాయలు**

గుర్తింపు - కథ కాని వ్యథ 175

అన్నదాత బోర్లాగ్ 178

పుచ్చి ఇచ్చుకోండి! 182

బొమ్మ సూక్ష్మం - 55 మాటల్లో కథ 186

తెలుగు జాకెట్టు గుడ్డ పథకం 188

ముగ్గొలకపోశారు 189

సంక్రాంతి సంబరాలు 191

డామిట్... నేర్చుకోవడమా? బార్బేరియస్ 195

నే సెలవిచ్చేదేమిటంటే... 196

**తూర్పూ పడమరల కబుర్లు** 198

**చివరిమాట** 223

# ...కొంచెం ...ఘనం

ఈపళంగా మనదేశంలో (ఏ దేశంలో అయినా ఓ.కే.) ఒక సర్వే చేసి ఈ క్రింది ప్రశ్నలడగండి.

1. మీరు వాడే టీ.వీ. ఏ కంపెనీది?
2. మీరు వాడే కంప్యూటర్ మానిటర్ ఏ కంపెనీది?
3. మీ కారు ఏ మోడలండీ?
4. మీ సెల్ ఫోను ఏ కంపెనీది?
5. ప్రపంచంలో నాణ్యమైన ఉక్కు తయారీలో ఘనత వహించిన సంస్థల్లో 3వ స్థానంలో ఉన్నది ఏది?
6. మీ మైక్రోవేవ్ ఏ కంపెనీది?

వీటికి సమాధానం మీకు ఎల్‌జి, హుండయ్ (శాంత్రో, సొనాటా), పోస్కో చాలా ఎక్కువసార్లు వస్తాయి. ఈ కంపెనీలన్నీ కొరియావి. మనదేశంలో చాలామందికి కొరియా అంటే పెద్దగా తెలియదు. ఆ మాటకొస్తే నాక్కూడా ఇక్కడకొచ్చాకా బాగా తెలిసింది. మునుపు ఎకనామిక్స్ పుస్తకాల్లో కొరియా అభివృద్ధి గురించి కొద్దిగా చదివా, అంతే. ఈ దేశం గురించి తెలియకపోవడం వల్ల మనకి తరతరాలుగా ఎలెక్ట్రానిక్స్ అంటే జపాన్ అని మాత్రమే భావం ఉండడం వల్ల కొరియా ఉత్పత్తులని కూడా చాలామంది జపానువే అనుకొంటున్నారు. నేను కొరియాలో ఉన్నానని చెపితే అది ఎక్కడుందని అడగడం సాధారణమై పోయింది. కానీ చాలామందికి రెండు కొరియాలున్నాయని తెలుసు. తమ ఉత్పత్తులతో జనబాహుళ్యానికి ఇంత దగ్గరైన కొరియా దక్షిణ కొరియా. ఈ మధ్య అణుపరీక్షతో అందరినీ అలరించిన కొరియా ఉత్తర కొరియా. దక్షిణ కొరియాని సాధారణంగా

కొరియా అని పిలుస్తారు. వాళ్ళ సంవిధానం ప్రకారం దీని పేరు 'రిపబ్లిక్ ఆఫ్ కొరియా'. వాళ్ళ భాషలో 'దేహన్ మిన్గుక్'. ఉత్తర కొరియా పేరు 'డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా' అంటారు. ఆ దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం కన్నా మన నేతిబీరకాయలోనే నెయ్యి ఎక్కువుంటుంది.

ఒక్కటిగా ఉన్న కొరియాని 1945లో రెండుగా చీల్చారు. వాటి మధ్యలో ఉన్న సరిహద్దుని 38వ పారలల్ అని అంటారు. భారతదేశం, పాకిస్తాన్‌లు చీలిపోవడానికి రెండు మతాల మధ్య సమస్య కారణం. కాని కొరియా రెండుగా చీలిపోవటానికి జపాను రెండవ ప్రపంచయుద్ధంలో ఓడిపోవడం కారణం. ఆ సమయంలో కొరియా జపాను వలస పాలనలో ఉంది. జపాను కొరియాని 1910-45 మధ్య తన పాలనలో ఉంచుకొంది. యుద్ధంలో ఓడిపోకపోతే అది ఇంకా కొనసాగేదేమో? ఏమైతేనే 1945లో స్వాతంత్ర్యం పొందిందీ దేశం. అత్త సొమ్ము అల్లుడు ధారబోసినట్లు, జపాను ఓడిపోయి కొరియాని శత్రుపక్షానికి ధారాదత్తం చేసింది. శత్రుపక్షంలో అమెరికా, దాని మిత్రపక్షాలూ ఇంకా రష్యా, దాని మిత్రపక్షాలూ దొంగలూ, దొంగలూ ఊళ్ళు పంచుకొన్నట్లుగా కొరియాని రెండు ముక్కలుగా చేసి దక్షిణ కొరియాని అమెరికా, ఉత్తర కొరియాని రష్యా తమ తమ వర్గాల్లో చేర్చుకొన్నాయి. అప్పటినుండీ (దక్షిణ) కొరియాలో పెట్టుబడిదారీ విధానం, ఉత్తర కొరియాలో కమ్యూనిజం అమలులోకి వచ్చాయి. అలా విడిపోయిన వీళ్ళు, ఎలాగైనా, ఎప్పుడైనా తిరిగి కలుసుకోవాలనీ, కలిసిపోవాలనీ తెగ ఆరాటపడతారు. దానికోసం కొరియా ప్రభుత్వంలో యూనిఫికేషన్ మినిస్ట్రీ ఒకటి ఉంది. వీళ్ళ సాహిత్యంలో కూడా దీనిమీద చాలా కథలూ, కవితలూ వచ్చాయి. ఈ రెండు దేశాల మధ్య DMZ (De-Militarized Zone) ఉంది. ఇది సుమారు 3 కిలోమీటర్ల వెడల్పున్న నిర్జన సరిహద్దు ప్రదేశం. జర్మనీ గోడ కూలిపోవడం ఇక్కడ కూడా చాలా ఆశలు రేకెత్తించింది.

అసలే అర్భకం అందులో వేవిళ్ళన్నట్లు, జపాను పాలన, రెండో ప్రపంచ యుద్ధాలతో అంతంతమాత్రంగా ఉన్న దేశ పరిస్థితి, 1950-53 మధ్య ఉత్తర కొరియా దాడితో మరీ అధ్వాన్నమైపోయింది. అప్పుడు ఎక్కడ చూసినా దారిద్ర్యం, ఆకలి. అప్పుడు వాళ్ళ తలసరి ఆదాయం సుమారు 50 డాలర్లు. అప్పటి మనదేశపు ఆదాయం కంటే తక్కువ! వ్యవసాయం ప్రధాన వృత్తి. వ్యవసాయ భూమి కేవలం కొద్దిమంది భూస్వాముల చేతిలోనే ఉంది. పరిశ్రమలేమీ లేవు. ఉన్నవన్నీ ఉత్తర కొరియాకి పోయాయి. అల్లాంటి పరిస్థితి నుండి అతి త్వరగా అభివృద్ధి చెంది

1995 నాటికి, అంటే స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాలలో, OECD లో సభ్యత్వం పొందగలిగిందీ దేశం.

ప్రణాళికాబద్ధంగా, ఒక నిబద్ధతతో ప్రగతిని సాధించి, సంకల్పం గట్టిగా ఉంటే ఏమైనా సాధించవచ్చని కొరియన్లు నిరూపించారు. మొదటగా, భూసంస్కరణలని అమలుపరచారు. ఎవరికీ 3 హెక్టారుల కన్నా ఎక్కువ భూమి లేకుండా చట్టం చేసి, మిగులు భూమిని పంచేశారు. అదీ ఉత్తినే కాకుండా, రైతులకి అమ్మారు. ఆ భూమి ధర వాయిదాలలో పంట ద్వారా చెల్లించగల్గే ఏర్పాటు చేశారు. దీంతో 76 శాతం రైతులకు లాభం కలిగింది. మిగిలిన అభివృద్ధి చెందిన దేశాలలాగే కొరియా కూడా పరిశ్రమాభివృద్ధి ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధించింది. ఈ దేశానికి వనరులు అతితక్కువ, ఖనిజాలు శూన్యం. సాగు చేయగల వీలైన భూమి కేవలం 20 శాతం. ఎక్కువ భూభాగం కొండలూ, గుట్టలే. కాని, ప్రభుత్వం ధీమాగా ఎగుమతులపై దృష్టి పెట్టి, రాయితీలు కల్పించింది. మొదట దిగుమతి చేసుకొంటున్న వస్తువులని స్వంతంగా ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహం ఇచ్చిన ప్రభుత్వం, అది లాభం లేదని ఒక దశాబ్దంలోపే గ్రహించి, ఎగుమతులనే ప్రోత్సహించింది. ఆ తర్వాత దశాబ్దాలలో అధిక పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం కావాల్సిన పరిశ్రమలని ప్రోత్సహించి, తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుండేలా కృషి చేసింది. 1980వ దశకానికే అధిక తలసరి ఆదాయం కల్గిన దేశంగా తన స్థానాన్ని నమోదు చేసుకొన్న ఘనత ఈ దేశానిది.

కొరియాతో పాటు తైవాన్, సింగపూర్, హాంగ్‌కాంగ్‌లు కూడా అతి త్వరలో అభివృద్ధి చెందిన దేశాలే. ఇక జపాను సంగతి వేరే చెప్పక్కర్లేదు. వీటన్నిటికీ తలమానికం. ఈ ఐదు దేశాలు తమదైన శైలిలో అతి త్వరలో, అంటే ఒక 30–40 ఏళ్ళలో, అభివృద్ధి చెంది ప్రపంచానికి ఒక అద్భుతాన్ని చూపించాయి. అమెరికా, యూరోప్ దేశాలు కూడా అభివృద్ధి చెందాయి. కాని వాటి అభివృద్ధి ప్రయాణం 200 ఏళ్ళ పాటు సాగింది. అందులోనూ ఎన్నో దేశాలని కొల్లగొట్టడం ద్వారా సాధించారు. అంతేకాక, వారి వారి దేశాల్లో పారిశ్రామిక అభివృద్ధి వల్ల గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర అశాంతి చెలరేగడం ఒక విషాద పరిణామంగా మిగిలిపోయింది. కాని తూర్పు ఆసియా దేశాల్లో (సింగపూరు, హాంగ్‌కాంగ్‌లలో గ్రామీణ ప్రాంతాలే లేవు) గ్రామీణాభివృద్ధిని కూడా తగు విధంగా సమతుల్యతతో సాధించడం వల్ల, వాటి అభివృద్ధి పథం ఆదర్శవంతంగా మిగిలిపోయింది. ఇదీ కొరియా అభివృద్ధి కథ. ఇంతా చేస్తే ఈ దేశం ఎంతుంటుందో తెలుసా? మనదేశంలో 33వ వంతు.

వైశాల్యం గీచి, గీచి లెఖ్ఖపెట్టినా 98480 చదరపు కిలోమీటర్లు. మన తెలంగాణా మైనస్ ఒక రెండు పెద్ద జిల్లాలు. మరి జనాలో పట్టుమని 5 కోట్లు కూడా లేరు.

ఇప్పుడు ఈ బ్లాగు శీర్షిక ఈ రకంగా చదివితే బాగుండదూ? **పిట్ట** కొంచెం, **కూత** ఘనం. అసలు కిటుకు ఏంటంటే, కొరియా మ్యాప్ చూస్తే పరిగెత్తడానికి సిద్ధంగా ఉన్న కుందేలులా అన్పిస్తుంది. అందుకే అనుకొంటా, వీళ్ళు ఇంత త్వరగా అభివృద్ధి సాధించారు. వీళ్ళ కరెన్సీని WON అంటారు. ఆంగ్లంలో దాని అర్థం గెలుపు. ఇక్కడి కొరియన్ స్నేహితుడు ఎప్పుడూ ఈ విషయం సరదాగా చెబుతూంటాడు. అవునేమో!

తర్వాతి వారాల్లో, ఈ దేశపు చరిత్ర, మనుష్యులు, మమతలూ, ఇంకా సరదా విషయాలూ...

## వ్యాఖ్య

**అంబానాథ్:** ప్రపంచమంతటా విడిపోయిన భాషాజాతులు తిరిగి ఏకమవ్వాలని తహతహలాడుతున్నాయి. రాజ్యాలు లేని భాషాజాతులు రాజ్యాల కోసం పోరాడుతున్నాయి. కలిసి ఉన్నవాళ్ళం విడిపోవాలని, బలహీనపడాలని ఉన్న రాజ్యాన్ని, ఆధిక్యాన్ని కోల్పోవాలని నాశనమైపోవాలని కలలు కంటున్నవారం తెలుగువారం ఒకరమే కనపడుతున్నాం. దీని భావమేమి తిరుమలేశ!

*(ప్రచురణ తేదీ 26 నవంబరు 2006)*

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Naku+Telugu+Chesindi

* * *